[illegible]లరు నన్ను?

అక్కడ నా ప్రాణంలో ప్రాణమైన ప్రణవి...మరో చింకి ఎదవతో బ్రతుకు ప్రయాణానికి సిద్ధమవుతుంటే?

ప్రణవి అంటే ఎవరనుకున్నారు? ప్రణవి ప్రణవే! నన్ను కన్ఫ్యూజ్ చేయొద్దు...నాకు అన్నీ తెలుసు.

ఇంక చింకి ఎదవ సంగతా? చింకి ఎదవ గురించి నాకట్టే దిగుల్లేదు...ఎందుకంటే వాడు కేవలం చింకి ఎదవ. వాడికి నేనిచ్చిన టైటిల్ అది. అసలు చింకి ఎదవ అనే వర్ణన మీరెప్పుడైనా విని వుండరు...అందుకే నన్నుమానిస్తున్నారు కదూ! చూడండి...వాడొక దౌర్భాగ్యుడు.

దౌర్భాగ్యుడు అని ఎందుకలా తిట్టిపోస్తున్నానని మీకు నాపై కొంచెం రాంగ్ ఇంప్రెషన్ కలుగుతోంది కదూ!

నాచురల్! మీకు అలాంటి వ్యక్తులతో పరిచయం చాలా తక్కువ.

నేను ప్రణవిని ప్రేమించానండీ...

ఓయ్...నమ్మలేకపోవడానికి ఇదేమైనా సినిమా కథనుకున్నారా?

కానే కాదు...

అసలు నేను ప్రణవిని ఎలా ప్రేమించానని మీకు కుతూహలంగా వుంది కదూ!

సరే! టూకీగా చెప్తా వినండి...అదే చదవండి మరి...

ప్రణవితో నా పరిచయం, ప్రేమ ఒక ఎపిసోడ్...అలాగే చింకి ఎదవ అనే విలన్ గురించి మరో ఎపిసోడ్...

ప్రణవి...పేరు బాగుంది కదూ! నేనూ అదే అనుకున్నాను...అన్నాను కూడా, ఆవిడతో డైరెక్టుగా.

"ప్రణవీ...నీ పేరు అందంగా వుంది."

అప్పుడు ప్రణవి టెలిఫోన్ డైరెక్టరీ నా నుంచి గబుక్కున లాక్కుని "అంకుల్, మీరొచ్చిన పని కానివ్వండి" అంది, మాగ్జిమమ్ తన అయిష్టాన్ని తన గొంతు ద్వారా ఎక్స్‌ప్రెస్ చేయడానికి తంటాలు పడుతూ.

అంకులా?

నేను అంకుల్‌లా కనిపిస్తున్నానా?

అంకులంటే రెండర్థాలు...

ఒకటి మామయ్య, ఇంకోటి బాబాయ్...

ఇపుడు ఏ అర్థంతో ఆ మాట అందీపిల్ల? పిల్ల అన్నానని ఆవిడేదో బాలిక అనుకోకండి...

పద్దెనిమిదేళ్ళుంటాయ్ తనకి...రిచాలా వుంది.

నేను కొంచెం కన్ఫ్యూజ్ అయి, కొంచెం



బాధపడి, "ఏమిటిది రిచా? నాపై రాంగ్ ఇంప్రెషన్?" అని డైరెక్టుగా అన్నాను.

ఆమె తెల్లబోయింది.

ఎందుకంటే ఆ పిల్ల తెల్లగా వుండదు. నల్లగానూ వుండదు. మీడియమ్...

అంటే చామనఛాయ...

అయినా సరే...'రిచా' అనగానే కొద్దిగా ఎక్సయిట్ అయ్యింది. అవుతుంది కూడా! నాకు తెలుసు!

"అది కాదు సార్...మీరు ఎవరో కె.ఎన్.రావు, స్టోన్‌హౌస్‌పేట నెంబరడిగారు...నాకు తెలీదన్నాను...డైరెక్టరీ ఇమ్మన్నారు, ఇచ్చాను...అంతే కదా! డైరెక్టరీ తీస్కొని చూస్తావున్నారు...వేరే కస్టమర్లు వచ్చారు...కానీ అలాగే చూస్తూ వున్నారు...నాకు నా బోయ్ ఫ్రెండ్ నుంచి ఫోనొచ్చింది...పరవశిస్తూ మాట్లాడుతూ వుంటే అలాగే చూస్తూ వున్నారు...అప్పుడు మా బాస్ కొడుకు వచ్చి "ప్రణవీ...స్టాపిట్! ఆర్యూ ఏ ఫూల్?..."అని తిట్టాడు. తిట్టాక "సారీ ప్రణవీ" అని అన్నాడు.

మీరప్పుడు మా బాస్ కొడుకుని పెట్టుకుని "ఏమిటయ్యా ఇది? ఇలాంటి చక్కని ఆపరేటర్‌ని అలాంటి మాటలతో హర్ట్ చేశావ్? మనసులో వున్నది డైరెక్టుగా చెబితే అపార్థాలు తొలగిపోయి, ఎన్నో రీళ్ల సినిమా సేవ్ అవుతుంది కదా!" అని అన్నారు.

మా బాస్ కొడుకు మిమ్మల్ని గుమ్మడిలా చూసి తలొంచుకుని వెళ్లిపోతూ "సారీ! కె. విశ్వనాథ్ గారూ" అన్నాడు.

అలా వెళ్ళిపోయాక మళ్ళీ నాకు ఇంటి దగ్గర నుంచి ఫోన్ చేసి "ఐ లవ్యూ రిచా" అని అంటున్నాడు. ఈలోగా మీరొదే కాల్‌షీట్లు లేని కె. విశ్వనాథ్‌గారిలా "రిచా! నామీద రాంగ్ ఇంప్రెషనా?" అని అంటున్నారు.

ఏంటి సార్? రిచాలా ఉండటం, నా నేరమా? అయినా రిచా ఎవత్తి? ఎవరో ఒక అందమైన అమ్మాయి. ఒక్క సినిమాతో సెన్సేషనల్ హిట్ హీరోయినయి కూర్చుంది. ఎందరో డైరెక్టర్లు నువ్వే కావాలి, నువ్వే కావాలి అంటున్నా...కిమ్మనకుండా వుంది. నాకూ ఆమెకూ ఏంటి సార్ పోలిక?" అని ఆ టెలిఫోన్ బూత్ ఆపరేటర్ భావోద్రేకంతో డైలాగులు పవర్‌ఫుల్‌గా చెప్పింది.

అప్పుడు నేను "చూడు పాపా...కొంచెం కూల్‌గా ఆలోచించు. నువ్వు రిచాలాగే వున్నావ్. కానీ నువ్వు నీ బోయ్‌ఫ్రెండ్‌తో అలా డ్రీమ్ సీక్వెన్స్‌లో కెళ్ళిపోయి వచ్చిన కస్టమర్లని ఎక్స్‌ట్రా ఆర్టిస్టులుగా చూడ్డమే ఏం బాగా లేదు. పైగా సెకండ్ హీరోలాంటి నీ బాస్ కొడుకు రాగానే వాడి మాటలకి ఐసయిపోయి, మళ్లీ ఇలా సైడ్ క్యారెక్టర్స్‌ని ఓవర్‌లుక్ చేయడం అంతకంటే బాగా లేదు" అన్నాను.

"సారీ సార్...ఇంతకీ నన్నేం చేయమంటారు?" అంది క్షమించమన్నట్టుగా.

"కె.ఎన్.రావు, స్టోన్ హౌస్‌పేట..."అన్నాను.

ఆ అమ్మాయి ఉన్నపళంగా పట్టు తప్పి కింద పడిపోయింది.

ఆహా! ఇదే దైవలీల...అందమైన అమ్మాయిని మృదువైన భుజంపై చేయి వేసి, దేవుడనుకూలించి ఇంకా కిందికి...అంటే చంకలో చేయిపెట్టి, ఆ మెత్తని గంద్రగోళాల మధ్య...అదే...ఆ ఎత్తైన ఎదల మధ్య చేతులుంచి పైకి లేపడం...ఎంత లక్కీ ఛాన్సు...అనుకుంటూ చేతుల్ని రుద్దుకుని రిచా...అదే ఆ రిచావంటి అమ్మాయిని పైకి లేవదీయబోతుంటే...

అప్పుడొచ్చాడు వాడు...

పానకంలో పుడక...

విస్కీలో పుల్ల...

చింకి ఎదవ...

వాడు సడెన్‌గా ప్రత్యక్షమై..."పద్మా...నా పద్మా...పద్మ పద్మ పద్మా..."అన్నాడు.

పద్దులు గిద్దులు అంటే వాడేమైనా ఎకౌంటెంటా అనుకున్నాను.

కానే కాదు...మరి?!

నాకు తెలీనే తెలీదు...


వాడు పద్మాని...అంటే రిచాని లేవదీసి కుర్చీలో నిటారుగా కూర్చోబెట్టాడు.

వాటర్ ప్యాకెట్ ఒకటి ఫ్రిజ్‌లోంచి బైటకి లాగి నోటితో కొరికి, హోళీ పండుగరోజు రంగుని పిచ్‌కారీ చేసినట్టుగా రిచామొహంపై ప్యాకెట్‌ని

## వెల్‌డన్ బిపాసా

*బిపాసాబసు కొల్‌కతాలో ఉద్యోగం కోసం తిరుగుతున్న సమయంలో, ఒక ఫొటోగ్రాఫర్ ఫ్రెండ్ చాలా సహాయం చేశాడట. ఆమెకి చిన్న ఉద్యోగం కూడా ఇప్పించాడు. ప్రస్తుతం బిపాసా బాలీవుడ్ నెంబర్‌వన్ హీరోయిన్ అయిన విషయం తెలిసి ముంబయి వచ్చి, ఆమెను ఫొటోసెషన్ కోసం వచ్చిన విషయం చెప్పడానికి భయపడ్డాడు. కానీ బిపాసా మాత్రం అతను వచ్చిన విషయం తెలుసుకొని స్వయంగా ఫోన్ చేసి అతనికోసం ఫొటోసెషన్‌కు పోజులిచ్చింది. వెల్‌డన్ బిపాసా.*





ఒత్తాడు.

సెలూన్‌లో బార్బర్ మొహంపై నీళ్ల పిచ్‌కారీ...అంటే స్ప్రింకిల్ చేసినట్టుగా ఆ నీళ్ల పడుతుంటే...మొహం మేకలా జలదరింపజేసి...కళ్లు తెరిచి...

"హాయ్ చింకీ..."అంది రిచా.

అయితే వీడు ఎన్నో విలన్?

ఒకటి ఫోన్లో ఫ్రెండు, రెండు బాస్ కొడుకు, మూడు వీడు...అంటే చింకీ గాడు...

ఇంతకీ నేనొచ్చిన పని ఏమైంది?

ప్రణవిని కలుసుకోవడానికే కదా నేను వేదాయపాళెం నుంచి వచ్చిందీ?!

సరే!

చింకిపాత లాంటి మొహంతో వున్న చింకీని చూసి చంకలెగరేసుకుంటూ గెంతులేస్తోందే... ప్రణవి...ప్రణవికి బుద్ధి వుందా? ఎవడో కోన్ కిస్కాగాడు...వాడు ఒఠ్ఠి సైడ్ విలన్ కేరెక్టర్ అని ప్రణవికి తెలీదా?

తెలీదు కాబోలు! తెలిస్తే ఎందుకలా చేస్తుంది?

"చింకీ...చీకిపోయిన తాటి టెంకలా అలా అయిపోయిందే. నీ మొహం చింకీ?" అంది విచారంగా ప్రణవి.

అందుకు చింకీ కళ్లతోనే 'హు' అన్నాడు. అది ఎలా వుందంటే...తరుణ్ కూడా "నువ్వే కావాలి" సినిమాలో అలాగే కళ్లతోనే 'హు' అనే ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తుంటాడు. అలాగన్నమాట.

చింకీ వేషధారణ కూడా అచ్చు తరుణ్‌లాగే వుంది.

"పద్దూ..."అన్నాడు అదోలా...చింకీ.

"ప్రణవి కదా నా పేరు...ప్రణూ అనాలి కానీ పద్దూ ఏమిటి?" అంది రిచా ముద్దుగా.

సారీ...రిచా...అంటే మన ప్రణవే!

సారీ సారీ...నా ప్రణవే.

"కాదు పద్దూ...నా మరదలు నా లైఫ్‌లో సెకండ్ హీరోయిన్. తన పేరు పద్మ. నువ్వే కావాలి సినిమాలో వర్షలా...వూరికే కింద పడుతూ వుంటుంది. తనకి నే మాటిచ్చాను. నిన్ను నేను చేసుకోకపోయినా నీ పేరుతోనే నా కాబోయే భార్యను పిలుచుకుంటా అని. అందుకే నిన్ను పద్దూ పద్దూ అని పిలుస్తున్నా" అన్నాడు చింకీ భావోద్రేకంతో.

"అబ్బ...నువ్వెంత మంచోడివి చింకీ" అంది రిచా కమ్ ప్రణవి.

"మన పెళ్ళెప్పుడు?" అన్నాడు చింకీ, ఏదో ఎగ్జామ్ డేటెప్పుడు అన్నట్లుగా.

"నెక్స్‌ట్ మంత్ ఆరున" అంది ప్రణవి.

"ఎవరు ఫిక్స్ చేశారు?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఆ రోజు మన రిజల్ట్సు కదా! రెండు పేపర్లు నేను సరిగ్గా రాయనేలేదు. సున్నాకి దగ్గర్లో, అంటే రెండో మూడో మార్కులొస్తాయి."

"అంటే నువ్వు ఫెయిలవుతావ్...గుడ్! నేను కూడా నాలుగు పేపర్లు రాయలేదు. నేనూ అట్టర్ ఫ్లాప్ సినిమాలా ఫెయిలవుతా" అని గంతులేశాడు చింకీ.

"నేను ఫెయిలవుతే నా పెళ్ళి చేస్తానన్నారు మానాన్న. నేను ఫెయిలైతే నాకు పిల్లనెవరిస్తారో అని భయపడుతున్నారు మా నాన్న. సో...మన పెళ్లి ఖాయం" అని పిచ్చిగా నవ్వాడు చింకీ.

"మరయితే మనం ఆరో తేదీన పెళ్లి చేసుకుంటాం" అని అరిచింది ప్రణవి.

"ఏం జరిగింది?" అంటూ పరిగెత్తుకొచ్చాడు పక్క టీ కొట్టు రషీద్.

"ఏం కాలేదు...కొట్టు మూసే టైమయింది" అంటూ షాపు మూసేసే ప్రయత్నంలో పడింది ప్రణవి.

అదీ సంగతి!

ఆరో తేది ఎప్పుడు అనుకోవద్దు...త్వరలోనే. ఇంతకీ నేనెవరినో మీకు చెప్పలేదు కదూ!

నేను ప్రణవిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నవాణ్ణి. ఆమె తండ్రి "పెళ్లి సందడి" శీర్షికలో "వరుడు కావలెను" అనే శీర్షిక కింద ప్రణవిని చేసుకోదలచిన వరుడి కోసం ప్రకటన ఇచ్చాడు.

వివరాల ప్రకారం ప్రణవి ఇక్కడుందని తెలిసివచ్చాను. కానీ మామూలు వ్యక్తిలా వచ్చాను.

షేవ్ చేసుకోకుండా, మాసినదుస్తుల్లో...ఒక అనామకుడిలా వచ్చి, ఏదో కె.ఎన్.రావు పేరు చెప్పి, ఫోన్ చేయాలనే మిషతో ప్రణవిని అబ్జర్వ్ చేస్తున్నాను.

సరే! ప్రణవి నాకు బాగా నచ్చింది. రిచాలా వుంది. రిచ్‌గా లేకపోయినా బావుంది.

కానీ ఈ యువకుల...అదే...నెంబర్‌వన్, టూ, త్రీల గొడవేంటో...అర్థం కావటం లేదు.

నాకు ఆస్తీ, అందం లేకపోవచ్చు. కానీ మంచి మనసుంది, ఆత్మ విశ్వాసం వుంది. ఈ చింకి వెధవ నుంచి నా ప్రణవిని రక్షించుకోవాలి.

అందుకే ఆలోచిస్తున్నాను...

ఏం చేయాలి?

చింకీని, ప్రణవిని విడగొట్టాలి.

అంతే! ప్రణవి తండ్రిని కలిశాను. నా గురించి చెప్పాను. ప్రణవి లేకపోతే బ్రతకలేనని చెప్పాను.

"ప్రణవి మీకు నచ్చిందా?" అన్నాడాయన గిరిబాబులా.

"నచ్చింది కానీ...విలన్లు?" అన్నాన్నేను.

"వాళ్లు విలన్లు కాదు సార్. మిమ్మల్ని టెస్ట్ చేయడానికి నేనే పెట్టా! ఎక్స్‌ట్రా ఆర్టిస్టులు! మా ప్రణవి అంటే మీకు నిజంగా ప్రేమ వుంటే...ఆ విలన్లు చూసి అపార్థం చేసుకుని పారిపోకుండా, ప్రణవి కోసం నిజాయితీగల హృదయంతో నా దగ్గరకి వస్తారని అనుకున్నాను. నా నమ్మకం వమ్ము కాలేదు.

అదే విధంగా...మీరు మా ప్రణవిని చూశారు...అనుమానపడ్డారు. కానీ అంతటితో వదిలేయకుండా...తిరిగి నా వద్దకొచ్చి...ప్రణవిపై మీ కోరికను తెలిపారు. అంటే నిజంగా మీకు మా ప్రణవిని పెళ్లి చేసుకోవాలని వుందన్నమాట!!! మీరు మా ప్రణవిని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నారన్నమాట!!!

చాలు బాబూ!!! అలాంటి ఇష్టం, కోరిక వుంటే చాలు. మగవాడికి తనక్కాబోయే భార్య మీద ఆ పాటి అభిమానం వుండాలి. అందుకే మిమ్మల్ని మెచ్చుకుంటున్నాను...నా కూతుర్ని మీకు ఇచ్చుకుంటున్నాను" అన్నాడు ప్రణవి తండ్రి.

ఇంకేం! శుభం!!!

❀

## బెడ్‌రెస్ట్

మనీషా కొయిరాలా బెడ్‌రెస్ట్ తీసుకుంటూ ఇంట్లో సినిమాలు చూస్తూ, పుస్తకాలు చదువుతూ కాలక్షేపం చేస్తోంది. 'ఏక్ ఛోటీసీ లవ్‌స్టోరీ', కుక్క కరవడం, గుర్రపు బండిమీద నుంచి కిందపడి నడుము విరక్కొట్టుకోవడంతో మంచానపడిన మనీషా ప్రస్తుతం బోర్‌గా ఫీలవుతూ, నేను సినిమాల్లోకి వచ్చాక ఇన్నాళ్ళు ఎప్పుడూ ఖాళీగా కూర్చోలేదు అంటోంది.

